రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

జనవరి 04, 2014

# <u>ప్రధాని పత్రికా సమావేశంలో అతి ముఖ్యమైన వాక్యం</u>

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

పత్రికలు, ప్రసారాలతో ప్రధాన మంత్రి జనవరి 03, 2014 నాడు జరిపిన సంభాషణలు చాలా వివాదాలకు దారితీసాయి. ఆయన సార్వత్రిక ఎన్నికల తరువాత నాయకత్వానికి అందుబాటులో లేరని, రాహుల్ గాంధి పేరును ప్రతిపాదించడం, నరేంద్ర మోడీని తూలనాడడం, అవినీతిని, ధరల పెరుగుదలని తగ్గించడంలో విఫలం అయినట్టు ఒప్పుకోవడం లాంటి విషయాలను గురించి ఆయన చేసిన ప్రకటనలు విస్తృతంగా వెలుగులోకి వచ్చాయి. బీజేపి నుండి మేము కూడా వాటిలో కొన్ని అంశాలపై వెంటనే స్పందించాము.

ఈ వివాదాలన్నింటి మధ్య ఆయన కాశ్మీరును గురించి మాట్లాడిన సంగతి దృష్టిని తప్పించుకొన్నది. ఒక పాత్రికేయుడు ప్రధానిని పాకిస్తాను విషయంలో తాను తీసుకొన్న చర్యలపై ఒక ప్రశ్నను అడగడం జరిగింది. దానికి జవాబిస్తూ ప్రధాన మంత్రి మొట్టమొదటి సారి రెండు దేశాల మధ్య గుప్తంగా జరిగిన రాయబార సంప్రదింపుల్లో కాశ్మీరు వివాదంపై పరిష్కారం కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఇక 'పరిష్కారం అయ్యిందని' అనుకొనే సమయంలో జెనరల్ ముషర్రాఫ్ మరో నాయకునికి తన స్థానం అప్పగించడంతో, ఆ ఒప్పందం ఆగిపోయింది. కొన్ని సంవతరాల క్రితం అధ్యక్షుడు ముషర్రాఫ్ దేశ భ్రష్టుడిగా లండన్ లో నివసిస్తున్నప్పుడు ఆయన ఇటువంటి విషయంపై వ్యాఖ్యానించారు.

కాశ్మీరు వివాదానికి అటువంటి పరిష్కారం ఏమిటి? ఈ ప్రశ్నకు జవాబును తెలుసుకొనే హక్కు భారత ప్రజలకు ఉన్నది.

ఈ వివాదంలో భారత దేశం చేసిన ప్రకటన చాలా స్పష్టంగా ఉన్నది. జమ్మూ-కాశ్మీరు భారత దేశంలో ఒక భాగం. భారత పార్లమెంటు 1994లో పాకిస్తాను ఆక్రమిత కాశ్మీరు భారత

దేశంలో అంతర్భాగమని ఒక ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. కాశ్మీరు అంశంలో ఇతర దేశాల లేక సంస్థల చొరవ ఆమోదయోగ్యం కాదని భారత దేశం గట్టిగా విశ్వసిస్తూ ఉన్నది. ఇప్పటికీ పాకిస్తానుకు కాశ్మీరు అనేది ఒక పూర్తికాని వివాదంగానే మిగిలిఉన్నది. ఇప్పటికీ అది కాశ్మీరు భారత దేశంలో అంతర్భాగామనే సత్యాన్ని ఒప్పుకోలేకున్నది. ఇప్పుడిక సరిహద్దులను మార్చడం, తిరగవ్రాయడం లాంటి అంశాలకు తావులేదని భారత దేశం గట్టిగా భావిస్తున్నది. అందువలన, కాశ్మీరు పరిష్కారాన్ని గురించి సంప్రదించేందుకు ఉన్న వేసులుబాటు స్వల్పం మాత్రమే.

జమ్మూ-కాశ్మీరు ప్రాంతానికి ప్రత్యేక ప్రాతిపదిక కల్పించిన నెహ్రు గారి ఆలోచన తప్పు అని మేము ఎప్పుడూ విస్వశించాము. గత 67 ఏండ్లుగా ఆ ప్రత్యేక ప్రాతిపదిక వేర్పాటు వాదానికి దారితీసింది. ఒక వైపు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాతిపదికకు కట్టుబడి ఉంటే, నేషనల్ కాన్ఫరెన్సు పార్టీ దానికి 1953కు ముందున్న పరపతిని కోరుతున్నది, పి.డి.పి. స్వయంపాలనను ప్రతిపాదిస్తున్నది, మరోవైపు వేర్పాటు వాదులు 'స్వతంత్ర్య ప్రతిపత్తిని' కోరుతున్నారు. ఇవి ప్రతి ఒక్కటీ భారత సార్వభౌమత్వానికి విఘాతం కలిగించేవిగానే ఉన్నాయి. వారి ఉద్దేశం భారత రాజ్యంగానికీ, రాజకీయంగా దేశంలోని ఇతర ప్రాంతాలకూ జమ్మూ-కాశ్మీరుతో ఉన్న సంబంధాలను బలహీన పరచడమే. ఈ నేపధ్యంలో, మనము డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికీ, పాకిస్తానుకీ మధ్య 'కొలిక్కి వచ్చిన' ఒప్పందం ను గురించి వివరాలను తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. కాశ్మీరు వివాదానికి తాత్కాలిక పరిష్కారం కుదుర్చుకోనేందుకు పాకిస్తాను ఎన్నో ఆమోదించదగని కోర్కెలను ముందుంచింది. వాటిలో ముఖ్యమైనవి మునుపటి భౌగోళిక సరిహద్దులను ఖరారు చేయడం, కాశ్మీరు నుండి సైన్యాన్ని తొలగించడం, రెండు దేశాల మధ్య ఉన్న అధీకృత సరిహద్దును (ఎల్.ఒ.సి.) సడలించి ప్రజలు, వస్తువుల రాకపోకలను అనుమతించడం, సమయ పరిమితి లోపు పూర్తి స్థాయి ఒప్పందం కుదిరే ముందు జమ్మూ-కాశ్మీరు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు త్రైపాక్షిక యంత్రాంగాన్ని నియమించాలని. జమ్మూ-కాశ్మీరులో రెండు దేశాల డబ్బు చలామణి అయ్యేట్టు చూడాలని కొందరు పాకిస్తానుకు చెందిన పర్యవేక్షకులు, కాశ్మీరీ కూటములు ప్రతిపాదించాయి. ఈ ప్రతిపాదనలన్నీ కాశ్మీరుపై 'కొలిక్కి వచ్చిన' ఒప్పందం లో భాగమా అన్నది, నాకు తెలియని విషయం. కానీ, నిజం

మరోలా ఉన్నదని భావిస్తున్నాను. ఈ నిజాలను తెలుసుకొనేందుకుగాను ప్రధాని తన చరిత్రను ప్రచురించేవరకు వేచి ఉండాల్సిన అవసరం ఉండదని ఆశిస్తున్నాను.

రెండవ మార్గం ద్వారా దౌత్య వ్యవహారాలు నడపడం క్రొత్త విషయం ఏమీ కాదు. అది ప్రపంచ వ్యాప్తంగా ఆమోదం పొందిన అంశం. కానీ, ఆ రెండవ మార్గం ద్వారా జరిపే రాయబారాలు ప్రకటించిన జాతీయ ఆశయాలకు విరుద్ధంగా ఉండడానికి వీలులేదు. ఎంతైనా ఒప్పందంలోని అంశాలను దేశ ఆలోచనాపరంపరకంటే క్రోద్దో గొప్పో ముందుకు తీసుకెళ్ళే అవకాశం ఉన్నది. పాకిస్తాను పదేపదే ప్రకటిస్తున్న అంశాలు, అంటే రెండు దేశాల మధ్య ఉన్న అధీకృత సరిహద్దును (ఎల్.ఒ.సి.) సడలించడం, త్రైపాక్షిక యంత్రాంగాన్ని నియమించడం లాంటివి, ఈ 'కొలిక్కి వచ్చిన' ఒప్పందంలో భాగం అయితే అవి జమ్మూ-కాశ్మీరు వివాదాస్పద ప్రాంతం అని ఒప్పుకోన్నట్టే అవుతుంది. కాశ్మీరు విషయం అంతర్జాతీయ వివాదంగా కాకుండా చూడడంకోసం, సరిహద్దు ఆవల ప్రేరేపించబడే ఉగ్రవాద దాడులను అంతర్జాతీయ వివాదంగా చేయడంకోసం, భారత రాయబారులు చాలా కృషిచేసారు. ఇటువంటి ఒక ఒప్పందం కుదుర్చుకొంటున్నాము అనే మాటలోనే, సాధించిన ఈ అంశాలనన్నింటినీ పోగొట్టు కొంటామేమో అన్న భయం కలిగిస్తున్నది. పాకిస్తాను పెంచి పోషిస్తున్న ఉగ్రవాదులను ఏరి వేయకుండా కాశ్మీరు లోయనుండి సైన్యాన్ని తొలగిస్తాము అనేది అనర్థాలకు దారితీస్తుంది. ప్రభుత్వం ఈ మార్గంలో వెళ్లడంలేదని భావిస్తాను.

ప్రధాని మొట్టమొదటి సరిగా కాశ్మీరుపై 'కొలిక్కి వచ్చిన' ఒప్పందాన్ని గురించి ఇప్పుడు తెలిపారు గనుక, ఆ ఒప్పందం వివరాలను, ఆ విఫలమైన ఒప్పందంపై ప్రధానియొక్క ప్రస్తుత అభిప్రాయాన్ని దేశానికి తెలపాల్సిన అవసరం మరింత పెరిగింది. చరిత్ర పుటల్లో ప్రధాన మంత్రి హయాములో చేపట్టిన చర్యలపై అంచనా వేసేందుకు కూడా ఈ వివరాలు ఎంతగానో సహాయపడతాయి.

***